దేవర్ ఫిలిమ్స్
పొట్టేలు పున్నమ్మ
నిర్మాత: శాండో M.M.A. చిన్నప్పదేవర్ దర్శకత్వం: R. త్యాగరాజన్
సంగీతం: K.V. మహదేవన్ రచన: ఆచార్య ఆత్రేయ

మురళీమోహన్, శ్రీప్రియ, పద్మప్రియ: జయమాలిని, నాగేష్
మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, దేవర్
ప్రభాకరరెడ్డి, ముక్కామల, రాజనాల, రాము (పొట్టేలు) ఇంకా
హరిబాబు, ప్రసాద్‌బాబు జయమోహన్, జెమినీబాలు, వీరా
స్వామి, జస్టిన్, సుంకర లక్ష్మి, లక్ష్మిప్రియ

సాంకేతిక నిపుణులు

డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : వి. రామమూర్తి F.I.C.A.
కెమెరామెన్ : వి.ఆర్. చంద్రన్, కె.ఆర్. గోవిందన్, కె. రఘుపతి
ఎడిటింగ్ : యం. జి. బాలురావు
నృత్యం : ప్రమీద్‌కుమార్ డిజైన్ : ఈశ్వర్
ప్లేబాక్ : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం
మేకప్ : ఎ. వి. రామచంద్రన్, పి. జగదీశన్. వేణు. రాము, మణి
నారాయణరావు, సింగ్, సంపత్, నాయుడు, నాగేశ్వరరావు
కాస్ట్యూమ్స్ : జి. కృష్ణస్వామి, జానకిరామన్, కళియమూర్తి
స్టిల్స్ : ఆర్.ఎన్.నాగరాజరావు, ఎ.శంకరరావు, ఆర్ ఎన్.నరసింహరావు
పబ్లిసిటీ : లక్ష్మి పబ్లిసిటీస్ ప్రెస్ రిలేషన్స్ : శ్రీనివాస్
పబ్లిసిటీ & ఆఫీస్ ఇన్‌చార్జి : యస్. ఆర్. రామస్వామి
సాంగ్ రికార్డింగ్ & రీరికార్డింగ్ : ఎ.ఆర్. స్వామినాథన్ (విజయాగార్డెన్స్)
డైలాగ్ రికార్డింగ్ : టి. డి. కృష్ణమూర్తి
ఔట్‌డోర్ యూనిట్ : దేవర్ & దండాయుధపాణి ఫిలిమ్స్, మద్రాసు-17
ప్రాసెసింగ్ : జెమినీ కలర్ లేబొరేటరీ మద్రాసు-6
నిర్మాణ నిర్వహణ : ఎస్.ఎం.గణేశన్; టి.ఎ.నటరాజన్, డి.సుందరరాజన్
ఫొటోలు ప్రింటింగ్ : బెజవాడ రావు (డి. కేశవరావు)
అసోసియేట్ డైరెక్టర్ : సి. దండాయుధపాణి బి. కాం.
ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ యం. ఎ. మారియప్పన్
కోయంబత్తూర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ : పి. యస్. రామచంద్రన్

విడుదల : ఆంధ్ర – నైజాం – సీడెడ్ లక్ష్మి ఫిలిమ్స్

World Negative Rights Controlled by
"విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్"

కథా సంగ్రహము ....

పున్నమ్మకు "నా" అనేవాళ్ళెవరూ లేరు. అలాగనీ ఆమె అనాథ కాదు. కారణం? ఆమెకు తోడుగా నీడగా ప్రాణంగా ఒక పొట్టేలుంది. దాని పేరు రాము.

ఏదో పనిచేసుకు బ్రతుకుదామనుకున్న పున్నమ్మకు గిరిబాబువల్ల ఏటపాళెం ఎస్టేట్‌లో ఒక కూలీపని దొరికింది .... ఆ ఎస్టేట్‌కు మేనేజరు హరిబాబు; గిరిబాబు – అతని అనుచరుడు; ఆ ఎస్టేట్‌లో పొట్టపోసుకోడాని కొచ్చిన ఆడకూలీలను హరిబాబుకు తార్చడం గిరిబాబుకు ఒక ముఖ్యమైన కార్యక్రమం ....

ఇక హరిబాబు సంగతి :–

"పూటకో పిల్ల కావాలి–చేతినిండా డబ్బు కావాలి". మంచివాడుగా, నమ్మకంగా నటిస్తూ – ఎస్టేట్ యజమాని శ్రీపతిని మోసంచేస్తూ, తన వ్యసనాలు తీర్చుకోడానికి గిరిని ఉపయోగించుకుంటూ, విలాస జీవితాన్ని గడుపుతూ వుంటాడు.

ఈ హరిబాబు, గిరిబాబు చేసే అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొనే వాళ్ళెవరూలేరు .... ఇలా వుంటుండగా పున్నమ్మను హరిబాబుకు తార్చాలని ఎస్టేట్ బంగళాకు పంపిస్తాడు గిరిబాబు....పున్నమ్మను నగలతో డబ్బుతో లొంగదీసుకోవాలని ఎంతో ప్రయత్నం చేస్తాడు. వీలుగాకపోయే సరికి ఆమెను బలవంతాన బంధించి అనుభవించాలని చూశాడు. ఆనిస్సహాయ స్థితిలో పున్నమ్మకు దిక్కుతోచలేదు. "రామూ" అని ఒక కేక వేసింది. అంతే విష్ణు చక్రంలా రామూ రావడం, హరిబాబును హూనాహూనం చేయడం జరిగిపోయింది. గత్యంతరంలేక పున్నమ్మ కాళ్ళమీద పడ్డాడు హరిబాబు.

ఇలాంటి వెధవ పనులు చేయనని క్షమాపణగా ఒక పత్రంకూడా రాసిచ్చాడు పున్నమ్మకు ....

*   *   *

ఆ నాటినుంచి హరిబాబుకు రాముా అన్నా - పున్నమ్మన్నా కూడ బుద్ధొచ్చి మంచిగా మారడానికి బదులు బుద్ధి వక్రించి కక్షను పెంచాడు - పగసాధించాలని కంకణం కట్టుకున్నాడు ....

*   *   *

కాలం ఎన్నో మార్పులను తెస్తుంది. పున్నమ్మ ఎస్టేట్ యజమాని శ్రీపతి కొడుకు విజయ్‌ను పెళ్ళిచేసుకుంది. పెద్దింటి కోడలైంది. ప్రయత్నంతో పన్నాగంతో హరిబాబు రాధను పెళ్ళిచేసుకొని శ్రీపతికి అల్లుడయ్యాడు.

పసిబిడ్డలాంటి మనిషి - పాలకుండలాంటి మనసున్న విజయ్‌ను తన మార్గంలోకి తిప్పుకొని, పున్నమ్మ సంసారంలో చిచ్చుపెట్టి, ఆమెను గర్భిణిగా ఇంటినుంచి వెళ్ళగొట్టిస్తాడు - హరిబాబు.

ఆస్తి సర్వనాశనమై - దుర్వ్యసనాలకులోనై బికారి కాబోతున్న భర్త విజయ్‌ను కాపాడుకోవలసి వచ్చింది.

ఏం చేసింది ?

పాత పున్నమ్మ అయింది. పొట్టేలు పున్నమంటే ఏమిటో చెప్తానని శపథం చేసింది.   మిగిలిన కథ వెండి తెరమీద చూడండి.

... పాటలు ...

పాట 1 రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల

గలగల జలజల - జలజలజల గలగల - పారే చిట్టేరు
నేను - నువ్వు - ఒకటేతీరు
నిలకడలేక అలుపటులేక-నీడవెతుకుతున్నాను తోడువెతుకుతున్నాను ॥గల॥

వరదవచ్చి నువ్వు ఉరకలే వేసేవు
వయసువచ్చి నేను కలలెన్నో కన్నాను.
నీ అలల అంతం ఎక్కడో! - నా కలల అర్థం ఏమిటో!
ఎవరికి తెలుసు నీకునాకు వున్నదో చల్లని మనసు ॥గల॥
సాగరమున్నదని నువ్వుసాగిపోయావు - ఏ గట్టూలేకనేను కట్టుబడివున్నాను
నీ సంబరమెపుడు తీరునో! - నా సంబర మెవరి తోడనో!
ఎవరికి తెలుసు; నీకునాకు వున్నదో చల్లని మనసు
కొండలైన కోనలైన నిన్ను ఆపలేవు - కోటివరాలిచ్చినా నన్ను పొందలేరు
నీవెక్కడికి పోతావో! - నేనెక్కడిమిడి పోతానో!
ఎవరికి తెలుసు నీకునాకు వున్నదో చల్లని మనసు ॥గల॥

పాట 2 రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రమణ్యం

పున్నమ్మ: ఎందుకేశావు చిన్నయ్యా - చెరుకుతోట
నన్ను చూచేటందుకా, - వెన్ను చూచేటందుకా!
ఎందుకని చెప్పితే వింటాను ఈ పూట....

విజయ్ : ఎందుకేశాను చిన్నమ్మీ - చెరుకుతోట
వెన్ను చూచేటందుకా! - నిన్ను చూచేటందుకా!
అందుకని చెప్పితే వస్తావా ఈ పూట ॥ఎందుకే॥

పున్నమ్మ: ఒంటరిగా కాలిబాట - వెంటనే వస్తుంటే
వెంటబడి తిరిగావు - వెర్రెత్తిపోయావు

విజయ్ : వెర్రిగా బుర్రిగా - ఈడొచ్చి నువ్వుంటే
వెర్రెత్తి తిరుక్కుంటే కుర్రాడా - వాడు
వేడెక్కిపోకుంటే మగవాడా ॥ఎందుకే॥

పున్నమ్మ: ఎర్రని ఎండలో వేడి వున్నది
చల్లనిగాలిలో చలువవున్నది - అవి
కన్నెపిల్ల మనసులో కలిసి వున్నవి

విజయ్ : మనసులో వున్నది - మాటలో అన్నది
అనుభవించకే ఎట్టా తెలిసేది - అవి
అందించినపుడే ఒప్పుకునేది ॥ఎందుకే॥

పున్నమ్మ: అనుభవము అంటావు - అందివ్వమంటావు
నలుగురు నవ్వితే - నన్నేమి చేస్తావు

విజయ్ : నలుగురూ నవ్వితే - నాకేమి లెఖ్ఖంట
నీ నవ్వు చూస్తుంటే చాలంట
నిన్ను నా దాన్ని చేసుకుని ఏలుకుంట!

పున్నమ్మ: ఇందుకా వేశావు చిన్నయ్యా - చెరుకు తోట

విజయ్ : అందుకే వేశాను చిన్నమ్మీ - చెరుకుతోట

పాట 3 రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

విజయ్ : ఈ దాహం తీరిందే పున్నమ్మా
ఆ దాహం తీర్చవే పైడిబొమ్మా!

పున్నమ్మ: ఈ దాహం తీరిందా చిన్నయ్యా-ఏ దాహంతీర్చాలి చెప్పవయ్యా

విజయ్ : పెదవుల తడితో తీరుతుంది ఒక దాహం
పెనవేసుకుపోతే ఆరుతుంది ఒక దాహం

ప్రసన్నమ్మ: హృదయంలోనే మెదులుతు వుంటుందొక దాహం - అది
పెరిగినప్పుడే ప్రేమౌతుంది .... మోహం ॥ఈ దాహం॥

ప్రసన్నమ్మ: వేళాపాళా లేదంటుంది నీ దాహం
వెగిర పడితే కాదంటుంది నా దాహం

విజయ్ : వెల్లువ కానకట్ట వెయ్ మంటుంది నీ దాహం
వేచి వుండమని వయసంటుంది నా దాహం ॥ఈ దాహం॥

విజయ్ : పూటపూటకు పెరిగేదేలే మన దాహం
పూతేనియ తాగితే తీరుతుందా ఆ దాహం

ప్రసన్నమ్మ: చీకటి పడనీ తీరుస్తాను నీ దాహం నీ
చలిపి ప్రేమలో పండిస్తాను నా దాహం ॥ఈ దాహం॥

పాట

రచన : ఆత్రేయ
పాడినవారు పి. సుశీల

సా॥ : తేనెగూడు నా ఈడు - తియ్యతెప్పిపోతుంది తాగిచూడు
ఈ మత్తులో పడని మగవాడు - ఈ రేడులోకాల లేడు లేడు....
ఘాటుగా వుంటుంది తొలినాడు - లేకుంటే తోచదు మరునాడు
ఒకసారి మరిగిన వాడెవ్వడూ - ఒద్దని నన్నొదిలిపోలేడు ॥తేనె॥
కాకపుడుతుంది తడవ తడవకు - కౌగిట్లో ఆర్పుతాను నువ్వు జడవకు
సూర్యుడు చంద్రుడు వృతతాతో దిక్కుల్లు
మరల్లే వుంటారు నీ కళ్ళకు ॥తేనె॥
నరకాన్ని మరిపిస్తా మనసుకు - స్వర్గాన్ని చూపిస్తా వయసుకు
తాళాన్ని నేర్పిస్తా నీ ఆటకు - తందనాలుపాడిస్తా నా పాటకు ॥తేనె॥


దేవర్ ఫిలింస్
పొట్టేలు పున్నమ్మ
ఫ్యూజి కలర్
నిర్మాత: శాండో M.M.A. చిన్నప్ప దేవర్
దర్శకత్వం: R. త్యాగరాజన్